ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా కోసం

ఛలో ఢిల్లీని జయప్రదంచేయండి

-ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి

విశాలాంధ్ర- తిరుపతి: తిరుపతిలోని జీయస్ భవన్‌లో ఏఐఎస్ఎఫ్ ముఖ్యుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివా రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి ఏడు సంవత్సరాలు అవుతున్న ఇంత వరకు రాష్ట్రానికి రావలసిన హోదా గురించి మాట్లాడకుండా, ఆంధ్రప్రజలను మోసం చేస్తొందన్నారు. మరో వైపు రాష్ట్రం లో అధికారం ఇస్తే మోడీ కి వ్యతిరేకంగా పోరాటం చేస్తానని చెప్పి అధికారం వచ్చాక ముఖ్యమంతి కేంద్రానికి సలామ్ కొడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలను నట్టేటముంచెసా రని వాపోయారు. హోదా వస్తే పరిశ్రమలు వస్తాయని, నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తద ని, పెట్టుబడులు వస్తాయని రాష్ట్రం అభివృద్ధి చెందుతాడని, విభజన హామీలతో వెనుకబడిన ఉత్తరంధ్ర, రాయలసీమ ప్రాంతలు అభివృద్ధి చెందుతాయని తెలియచేసారు. రాష్ట్రానికి హోదా విభజన హామీల అమలుకై ఈ నెల 26న జరిగే పార్లమెంట్ ముట్టడిని జైప్రదం చేయాలనీ రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది, విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొని జైప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులుశశి, బండిచలపతి, ఉదయ్, ప్రవీణ్, వినయ్, ప్రసాద్, బాలాజీ, మహబూబ్, తేజ పాల్గొన్నారు.

జీవ రసాయన శాస్త్రంలో ఆధునిక పోకడలపై పరిశోధనలు చేపట్టాలి

-రెక్టార్ ఆచార్య శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: జీవ రసాయన శాస్త్రంలో ఆధునిక పోకడలపై పరిశోధనలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య వి. శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. వర్శిటీలోని బయోకెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో "కరెంట్ ట్రెండ్స్ ఇన్ బయోకెమిస్ట్రీ అండ్ మాలిక్యులర్ బయాలజీ " అనే అంశంపై గత రెండు రోజులుగా జరిగిన వర్క్ షాప్ ముగింపు సమావేశం సెనేట్ హాల్లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రెక్టార్ ఆచార్య శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ యూనివర్సిటీలో సైన్స్ పరిశోధనలు విస్తృతంగా జరుగుతున్నాయని తెలిపారు. అనేక పరిశోధనా ప్రాజెక్టులు, జాతీయ, అంతర్జాతీయ సదస్సుల నిర్వహణ, ప్రఖ్యాత జర్నల్స్ లో పరిశోధనా పత్రాల ప్రచురణ, పేటెంట్లు వంటి ఎంతో స్ఫూర్తిదాయక ప్రగతి సాధించామని, తద్వారా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో యూనివర్సిటీ ఎంతో ఉన్నత గుర్తింపును సంతరించుకుందని చెప్పారు. ఈ క్రమంలో నిర్వహించిన ఈ వర్క్ షాప్ పరిశోధకులు, శాస్త్రవేత్తలు జీవ రసాయన శాస్త్రానికి సంబంధించిన నూతన పోకడలపై తగిన అవగాహనను పెంపొందించుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆకాంక్షించారు. హెచ్ సీయూ ఉపకులపతి ఆచార్య బీజే రావు మాట్లాడుతూ సైన్స్ పరిశోధనలకు కేంద్ర ప్రభుత్వం ఎన్నో ప్రోత్సాహకాలను అందిస్తుందన్నారు. ఈ వనరులను సద్వినియోగం చేసుకొని నాణ్యత గల పరిశోధనలు చేయాలని శాస్త్ర వేత్తలు, పరిశోధకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీడీఎఫ్ డీ డైరెక్టర్ ఆచార్య తంగరాజ్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం. శ్రీనివాసులు రెడ్డి, వృక్ష శాస్త్రం విభాగాధిపతి, సైన్సు కళాశాల డీన్ ఆచార్య ఎన్. సావిత్రమ్మ, వర్క్ షాప్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. బాలాజీ, హెచ్ సీయూ అధ్యాపకులు ఆచార్య రాజగోపాల్, ఆచార్య ఎస్.డి.ఎస్ మూర్తి, ఆచార్య ఓవియస్ రెడ్డి, ఆచార్య అప్పారావు, ఆచార్య త్యాగరాజు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుప్పం మున్సిపాలిటీ అభివృద్దే మాప్రధానలక్ష్యం : ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - కుప్పం : కుప్పం మున్సిపాలిటీలోని 25 వార్డులలో మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి కేటాయించిన 66 కోట్లు మంజూరు చేసిన విషయం విదితమే, మున్సిపాలిటీలో 25 వార్డులలో మంజూరు అయిన పనులకు భూమి పూజ కార్యక్రమంను జిల్లా ఎమ్మెల్సీ భరత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 66 కోట్ల రూపాయలు కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు మంజూరు చేసిన సీఎం జగన్ మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు చెప్పుకుంటున్నామని, నిధులు మంజూరు కు సహకరించిన మంత్రి పెదిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, ఎంపీ రెడ్డెప్ప లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అన్నారు. సకాలంలో పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్ మాట్లాడుతూ ప్రతి వార్డులో పనుల నాణ్యతను తప్పకుండా చూస్తామని, ప్రజలకు ఎల్లపుడూ అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.సి చైర్మన్ విద్యా సాగర్, రెస్కో చైర్మన్ సెంథిల్, మున్సిపల్ కమిషనర్ రవి రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు మునస్వామి, హఫీజ్, 25 వార్డుల కౌన్సిలర్ లు, వైకాపా కార్యకర్తలు, నేతలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఛైర్మెన్ నివాసానికి విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి

విశాలాంధ్ర - వి.కోట: విశాఖ శ్రీ శారద పీఠం ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి స్వధర్మ వాహిని ప్రచార యాత్ర లో ప్రముఖుల కలయిక లో భాగంగా మంగళవారం మండలంలోని పి.కొత్తూరు గ్రామంలోని చిత్తూరు జడ్పిచైర్మన్ జి.శ్రీనివాసులు(వాసు) నివాసానికి వచ్చారు. ఈ సందర్భంగా స్వామి వారికి ఛైర్మెన్ కుటుంబ సభ్యులు తులసి మాల దుశ్శాలువతో సత్కరించి, పూర్ణకుంభ మంగళ వాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, పెద్ద సంఖ్యలో భక్తాదులు మరియు జడ్పి సి.ఈ.ఓ వి. .ప్రభాకర్ రెడ్డి పలమనేరు మునిసిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పవిత్ర మురళి , గుడుపల్లె జడ్పిటిసి శ్రీ.కృష్ణమూర్తి , మండి శ్రీ సుధా , సింగల్ విండో చైర్మన్ శ్రీ.ధవనం భక్త , సర్పంచులు శ్రీ.శ్రీనివాసులు(సీనప్ప) , శ్రీ.దామోదర్ , ఎంపిటిసి శ్రీ.కమల్ , వార్డ్ సభ్యులు, జడ్పి చైర్మన్ వాసన్న యువసేన, అధికారులు, ఇతర ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు. పూజ కార్యక్రమాల అనంతరం ప్రసాద వితరణ చేశారు.

అడుసుపాళెం రైతులకు న్యాయం చేయండి

-జనసేన నాయకురాలు వినుత కోటా

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రేణిగుంట మండలం అడుసుపాళెం రైతులకు న్యాయం చేయాలని జనసేన నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆమె మంగళవారం శ్రీకాళహస్తి ఆర్డీవో రామారావును కలసి వినతిపత్రం సమర్పించారు. రేణిగుంట మండలం అడుసుపాలెంలో 50 మంది రైతుల విలువైన రిజిస్ట్రేషన్ అయిన 40 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారుల సహకారంతో కబ్జా చేయడానికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. అడుసుపాళెం రైతులు న్యాయకోసం జనసేన నేతలను ఆశ్రయించారని ఆమె తెలిపారు. గ్రామంలో విచారణ జరిపి రైతుల భూములను ఆన్ లైన్ లో దరఖాస్తు చేసి... న్యాయం చేయాలని ఆమె కోరారు. రైతులకు న్యాయం చేయకపతే జనసేన పార్టీ రైతులతో కలిసి పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులుదండిరాఘవయ్య, నాయకులు రవి కుమార్ రెడ్డి, సురేష్, గిరీష్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సంపూర్ణ కిట్‌తో - సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - చిత్తూరు: బడుగు బహిన వర్గాల గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లలు ఆరోగ్యంగా ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశం, ఏ ఒక్క పిల్లవాడు గాని గర్భవతులు, బాలింతలు పోషకాహారలోపం వల్ల అనారోగ్యా బారిన పడకూడదని ఉద్దేశంతో రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో వైఎస్సార్ సంపూర్ణ పోషన్ కిట్ అందజేయడం, కిట్లో పోషకాహారం కలిగిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్, వైఎస్సార్ సంపూర్ణ పోషణ లాంటి బృహత్తర పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేస్తోంది. ఈ పథకాల ద్వారా అంగన్‌వాడీ కేంద్రా లను బలోపేతం చేయడంతో పాటు గర్భవతులు, బాలింతలు, చిన్న పిల్లలకు బలవర్ధకమైన పౌష్టికా హారాన్ని అందిస్తోంది. దీంతోపాటు వైఎస్సార్ అమృత హస్తం, మధ్యాహ్న భోజన పథకం, బాలా మృతం, వైఎస్సార్ బాల సంజీవని పథకాలు కూడా రాష్ట్ర ప్రభుత్వం అములు చేస్తుంది. గర్భవతులకు, బాలింతలకుచిన్న పిల్లలకు నెలలో 25 రోజులపాటు పాలు, గుడ్డు, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, అంగన్వాడీ కేంద్రాలలో ఇవ్వడం జరుగుతుంది. టేక్ హెూమ్ న్యూట్రిషన్ కిట్ ద్వారా నెలకు 2 కిలోల మల్టీ గ్రెయిన్ ఆటా, అర కిలో వేరుశనగ చిక్కీ అరకిలో రాగి పిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేస్తున్నారు. 36 నుంచి 72 నెలల లోపున్న చిన్నారులకు నెలలో 25 రోజులపాటు వేడి అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు 200 మిల్లీ లీటర్ల పాలు, 25 కోడిగుడ్లు, 50 గ్రాముల బాలామృతం లడ్డు తదితర పోషకాహార పదార్థాలు ఇవ్వడం జరుగుతుంది. 7 నుంచి 36 నెలలలోపున్న చిన్నారులకు టేక్ హెూం న్యూట్రిషన్ కిట్ కింద నెలకు 2.5 కిలోల బాలామృతం, 25 కోడి గుడ్లు, 5 లీటర్ల పాలు ఇవ్వడం జరుగుతుంది. జిల్లాలో ఐ.సి.డి. ఎస్. ప్రాజెక్టుల పరిధిలో 2420 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. అందులో 1795 మెయిన అంగన్వాడీ కేంద్రాలు, 625 మినీ అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. 1047 అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ భవనాలలోను, 654 అంగన్వాడీ కేంద్రాలు అద్దెభవనము లోను, 719 అంగన్వాడీ కేంద్రాలుఉచిత భవనాలు లో ఉన్నాయి. జిల్లాలోని 2420 అంగన్వాడీ కేంద్రాల్లో 60,965 మంది వైఎస్సార్ సంపూర్ణ కిట్ పొందుతున్నరు. 7 నెలల నుండి 3 సంవత్సరాల లోపు 30,866 మంది పిల్లలు, 23,872 మంది గర్భవతులు మరియు బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషన్ కిట్ అందజేయడం

కమ్యూనిటీ బెస్ట్ ఈవెంట్స్ : పోషణాభియాన్ లో భాగంగా గర్భవతులు మరియు బాలింతలకు పోషణ విలువలను పెంపొందించుటలో అవగాహన కార్యక్రమాలు, శ్రీమంతాలు మరియు అన్న ప్రసాన వంటి కార్యక్రమాల పై గర్భవతులకు అవగాహన కల్పించడం జరుగుతుంది. సమగ్ర బాలలపరిరక్షణ :ఈ పథకంద్వారా0-8 సంవత్సరాల లోపు ఉన్న బాల బాలికలకు రక్షణ, సంరక్షణ కల్పించబడుతుంది. జిల్లాలో ఇప్పటి వరకు 10 బాల్య వివాహాలను నిలుపుదల చేయడం జరిగింది. పోక్స్ చట్టం ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు 42 కేసులు నమోదు చేయడం జరిగింది.

కిశోరి అవగాహన సదస్సులు: యుక్త వయస్సు బాలికలకు ఋతు క్రమము పరి శుభ్రత పై అవగాహన కల్పించడం జరుగుతుంది. కోవిడ్ - 19 వల్ల జిల్లా తల్లి , తండ్రి చనిపోయిన 18 సంవత్సరాల లోపు 21 మంది పిల్లలకు ఒక్కరికి రూ.10 లక్షలు చొప్పున ఎక్స్- గ్రేషియా చెల్లించడం జరిగింది. వదివేయబడిన 0 నుండి 3 సంవత్సరం లోపు పిల్ల ల కోసం హాస్పిటల్, బస్టాండ్, మరియు రైల్వే స్టేషన్లలో ఉయ్యాల ఏర్పాటు చేయడం జరిగింది.

శిశు గృహ : తల్లిదండ్రులు లేని 13 మంది అనాథ పిల్లల శిశు గృహ కేంద్రంలో వున్నారు. గృహ హింస చట్టం ద్వారా సమాజంలో మహిళలు వైవాహిక జీవితంలో ఎదురు అవుతున్న సమస్యల పై కౌన్సిలింగ్ ఇచ్చి రాజీచేయడం జరుగుతుంది. జిల్లాలో ఇప్పటి వరకు గృహ హింస చటం కు సంబంధించి 2839 కేసులు నమోదయ్యాయి, 1631 గృహ హింస చట్టం కు సంబంధించి రాజీ చేయడం జరిగింది. 1116 కేసులు కోర్టులో ఉన్నాయి. సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా 1140 కేసులు నమోదు కాగా అందులో 200 కేసులు పరిష్కారం చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్ జిల్లా లోని అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ లో భాగంగా పిల్లల బరువు, హాజరు, సంబంధిత రిజిస్టర్లను పరిశీలించడం. పిల్లలు ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, మెనూ ప్రకారంగా క్రమం తప్పకుండా వైఎస్సార్ పోషణ కిట్ గర్భిణులు రక్తహీనత గల గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి ఐరన్ ఫోలిక్ మాత్రలు ఇవ్వడంతో పాటు, బలవర్థకమైన పోషకాహారం అందజేసి వారిలో హిమగ్లోబిన్ శాతాన్ని పెంచాలని అంగన్వాడీ టీచర్లు కు కలెక్టర్ సూచించారు. చిత్తూరు పట్టణం సంజయ్ నగర కాలానికి చెందిన ఆర్.నూసరత్: గర్భవతి సమయంలో 4 నెలల క్రిందట అంగన్వాడీ కేంద్రంలో పేరు నమోదు చేసుకున్న నాటికి నాకు రక్తం 8.5 శాతం ఉండేది. అంగన్వాడీ కేంద్రాల ద్వారా 3 కేజీల బియ్యం, కిలో కందిపప్పు, అర్థ లీటర్ ఆయిల్, 25 గుడ్లు, 5 లీటర్ల పాలతో పాటు టేక్ హెూమ్ న్యూట్రిషన్ వైఎస్సార్ కిట్ కింద నెలకు కిలో అటుకులు, కిలో రాగి పిండి, కిలో సజ్జ పిండి, అరకిలో బెల్లం, పావు కిలో వేరుశనగ చిక్కీ , పావు కిలో ఎండు ఖర్జూరం తదితర వస్తువులు తీసుకుని తినడం వల్ల ఆరోగ్యంగా ఉన్నానని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు నమోదు చేసుకున్ననాకు ప్రతి నెల వైఎస్సార్ సంపూర్ణ పోషన్ కిట్ ఇంటికి సరఫరా చేసిన వస్తువులు ఏవిధంగా వాడుకోవాలని సంపూర్ణంగా అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రంలో నమోదు చేసుకున్న గర్భవతులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రభుత్వం సరఫరా చేసిన వస్తువులు వినియోగించడం వల్ల నాకు 4 నెలల క్రిందట 8.5 శాతం రక్తం ఉండేది. 5 నెలల తర్వాత 10.5 శాతం హిమోగ్లోబిన్ పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ సంపూర్ణ పోషణ బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని మా ఆరోగ్యం కోసం అందిస్తున్న ముఖ్యమంత్రి జగనన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చిత్తూరు పట్టణం, సంజయ్ నగర కాలానికి చెందిన ఎస్.ప్రసన్న మాట్లాడుతూ నేను మొదటి సారిగా గర్భం దాల్చిన తర్వాత అంగన్వాడీ కేంద్రంలో నా పేరు నమోదు చేసుకోవడం జరిగింది. ప్రతి రోజు మధ్యాహ్నం అంగన్వాడీ కేంద్రంలో కోడి గ్రుడ్డు, ఆకుకూరలు, కూరగాయల తో చేసిన భోజన పెట్టడం, ప్రతి నెల వైఎస్సార్ పోషన్ కిటును ఇవ్వడం తో నేను మొదటి కాన్పు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాన్పు జరగడం జరిగిందని తల్లి, బిడ్డ ఇద్దరం క్షేమంగా ఉన్నామని, మా పాపను గత సంవత్సరం నుండి అంగన్వాడీ కేంద్రానికి పంపుతున్నామని, 5.2 కేజీల బరువు, 62 సెంటీమీటర్ల ఎత్తు ఉన్న హర్షిత 3 సంవత్సరాల అమ్మాయి ఆరు నెలల నుండి ప్రీ స్కూల్ కు పంపడం వల్ల ప్రతి రోజు 9-30 గంటలకు పాలు, 10-30 గంటలకు గుడ్డు, మధ్యాహ్న భోజనంలో ఆకుకూరలు కూరగాయలతో కూడిన భోజనం, మధ్యాహ్నం 3 గంటలకు స్నాక్స్ కింద ఉడకబెట్టిన శనగలు తదితర పోషక ఆహార పదార్థాలు ఇవ్వడం వల్ల పాప వయసుకు తగ్గ బరువుతో పాటు ఆరోగ్యంగా ఉందని, ప్రతిరోజు ప్రీ స్కూల్ నందు పోషకాహారంతో కూడిన ఆహార పదార్థాలు పెట్టడం వల్ల ప్రస్తుతం 7.2 కేజీల బరువు, 71 సెంటీమీటర్ల ఎత్తు ఉందని, నేను నా కూతురు ఇద్దరికి అంగన్వాడీ కేంద్రం లో మంచి న్యాణ్యత మైన భోజనం చేయడంతో నేను నాబిడ్డ ఇద్దరం ఆరోగ్యంగా ఉన్నమిని ప్రసన్న ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

వినాయకుని సేవలో ప్రముఖులు

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దర్శనార్థం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్ ఉమారెడ్డి వెంకటేశ్వర్లు మరియు గుంటూరు జిల్లా పొన్నూరు శాస నసభ్యులు వెంకట రోశయ్య కాణి పాకం విచ్చేశారు. వీరిని ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈవో రాణా ప్రతాప్ స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రేణుక, ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, తహశీల్దార్ సుశీల, పర్యవేక్షకులు కోదండపాణి, శ్రీనివాస్, కాణిపాకం ఎస్ఐ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

నాడు నేడు పనుల పరిశీలించిన అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్

పలమనేరు - విశాలాంధ్ర : పలమనేరు మండలంలోని విద్యా నగర్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న నాడునేడు పనులనుపి వెంకట రమణా రెడ్డి అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ సమగ్ర శిక్ష చిత్తూరు వారు పరిశీలించినారు. రివాల్వింగ్ ఫండ్ ఎంత వచ్చింది ఎంత ఖర్చు ఐనది. అనే విషయాన్ని హెడ్ మాస్టర్ ను అడిగి తెలుసుకున్నారు. నాడు నేడు పనులలో నాణ్యత కచ్చితంగా ఉండాలి అన్నారు. పాఠశాలలో కంప్లైంట్ బాక్స్ గోడ పత్రికలు టోల్ ఫ్రీ నెంబర్ 1440ను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. తదుపరిభవిత కేంద్రాన్ని సందర్శించి పిల్లలను విచారించి సంతృప్తి వ్యక్తం చేసినారు. మరల మండల విద్యా శాఖా అధికారి కార్యాలయంలో సీఆర్ పీ లతో సమావేశం నిర్వహించి బడి బయట పిల్లల వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు. బడి బయట పిల్లలు వలస వెళ్లిన సరే అక్కడ చదువు తున్నారా లేదా అని తెలుసుకొని ఆన్లైన్ లో వారి వివరాలు నమోదు చేయలన్నారు. అలాగే జగనన్న విద్యా కానుక ను మండలంలో అందరి పిల్లల చేత బయోమెట్రిక్ పూర్తి గా వేయించవలెను అని సూచించారు. నాడు నేడు పనులకు ఇసుక స్టాక్ పాయింట్స్ అయిన గవర్నమెంట్ హై స్కూల్ పలమనేరు కొలమాసనపల్లి హై స్కూల్ నుంచి మాత్రమే హెడ్ మాస్టర్ లాగిన్ లో బుక్ చేసి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారిని పి. లీలారాణి, ప్రత్యామ్నాయ పాఠశాలల కో ఆర్డినేటర్ అజయ్ కుమార్ రెడ్డి, సీఆర్ పీ లు పాల్గొన్నారు

బీజేపీ నేత లక్ష్మణ్‌కు శ్రీవారి ప్రసాదాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్ కు ఆ పార్టీ పాలసీ, రీసెర్చ్ విభాగం ఏపీ కన్వీనరు డాక్టర్ చంద్రప్ప తిరుమల శ్రీవారి ప్రసాదాలు అందజేశారు. న్యూఢిల్లీలో మంగళవారం బీజేపీ ఓబీసీ మోర్చాజాతీయస్థాయిపాలసీ, రీసెర్చ్ విభాగ సమా వేశం జరిగింది. ఈ సమావేశానికి చంద్రప్ప హాజరయ్యారు. ఈ సమావేశానికి విచ్చేసిన డాక్టర్ కె.లక్ష్మణ్‌ను సన్మానించి ప్రసాదాలు అందించారు.

వేడుకగా కార్తీక మాస మహోత్సవ దీపోత్సవం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాష్ట్రీయ సేవా సమితి ప్రధాన కార్యదర్శి ఎస్. వెంకట్ రత్నం ఆదేశానుసారం, పొదుపు సంఘాల డైరెక్టర్ వి.నాగరాజు సూచనల మేరకు, కరకంబాడిలోని చింతకోనేశ్వర స్వామి ఆలయము నందు రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్ పొదుపు సంఘాల సభ్యులతో వేడుకగా కార్తీక మాస మహోత్సవ దీపోత్సవాన్ని, నిర్వహించారు. కార్తీక మాసం సోమవా రాన్ని పురస్కరించుకుని, సోమవారం సాయంకాలం, రాస్ పొదుపు సంఘాల సభ్యులు భక్తిశ్రద్ధలతో, ఉపవాసం తోటి, అత్యంత ఉత్సాహంతో, పిండి దీపాలను ఆలయంలో వెలిగించి, ప్రత్యేక పూజలతో భక్తి పారవశ్యం పొందారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ పూజానంతరం, ప్రసాదాలను అందించారు. ఈ పూజలో ట్రస్టు సంఘ సభ్యులు, లీడర్లు, ట్రస్టీలు, సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్టు మధుకుమార్ మృతి



విశాలాంధ్ర - పుత్తూరు: పుత్తూరు పట్టణ పరిధిలో సీనియర్ జర్నలిస్టు మధు కుమార్ చెన్నైలో అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఎక్కువ అధ్యమున తుది శ్వాస విడిచారు 15 రోజుల క్రితం పుత్తూరులో రోడ్డు మార్గంలో నిలబడి ఉన్న ఆయన్ను సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఓ విద్యార్థి దివ్య చక్రం వాహనం ఢీకొనింది ఈ ప్రమాదంలో ఆయన గాయపడి రేణిగుంట రోడ్ లోని నారాయణాద్రి ఆస్పత్రికి తరలించారు అనంతరం మెరుగైన వైద్యం కోసం చెన్నై అపోలో ఆసుపత్రికి తరలించారు కాగా మంగళవారం ఉదయం చికిత్స పొందుతూ ఆయన తుది శ్వాస విడిచారు మధు కుమార్ భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు మధు కుమార్ దాదాపు 35 ఏళ్లగా జర్నలిస్టుగా పనిచేస్తున్నారు కొన్ని దిన పత్రిక కొన్ని ఉదయం దిన పత్రిక వార్తదిన పత్రికలో జర్నలిస్టుగా ప్రారంభించి మరో వైపు న్యాయవాదిగా కూడా ఆయన కొనసాగించారు ప్రజా సంఘాలు నాయకులు ఆయన పట్ల నాతోపాటు జర్నలిస్టులోకి ప్రవేశించి ఆదర్శంగా నిలిచి ఆయన లేని లోటు కొంతమంది ఆయన ఆత్మ శాంతి కు వారు కుటుంబ సభ్యులకు దేవుడు అండగా నిలిచి ఆదుకోవాలన్నారు.

డిసెంబర్ 21 జగనన్న క్రీడా సంబరాలు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: 2022 డిసెంబర్ 21వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా సూళ్లూరుపేట శాసనసభ్యులు మరియు టీటీడీ పాలక మండలి సభ్యులు కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో జగనన్న క్రీడా సంబరాలు 2022 నిర్వహించబడుననని. స్పోర్ట్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సన్నాయి భాస్కర్ తెలిపారు. సూళ్లూరుపేట నియోజకవర్గం ఓపెన్ టు ఆల్ సెలక్షన్స్ 18 సంవత్సరాల పైబడిన యువతి యువకులు వాలీబాల్ ,కబడ్డీ, బ్యాట్మెంటన్, క్రికెట్ క్రీడల్లో అత్యున్నత నైపుణ్యం కలిగిన క్రీడాకారులకు నియోజకవర్గ స్థాయిలో ఎంపికలు జరుగును .కావున పైన తెలిపిన క్రీడల్లో ఆసక్తి కలిగిన క్రీడాకారులు స్థానిక గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ సూళ్లూరుపేట నందు ఈనెల 17 తేదీ ఉదయం 9 గంటలకు పాల్గొనవలసిందిగా కోరడమైనది . ఇందుకుగాను క్రీడాకారులు సూళ్లూరుపేట నియోజకవర్గ ఆరు మండలాలకు సంబంధించినటువంటి సూళ్లూరుపేట ,తడ, దొరవారిసత్రం, ఓజీలి, పెళ్ళకూరు, నాయుడుపేట స్థానికులై ఉండాలి వారు సెలక్షన్ కు వచ్చే సందర్భంలో ఆధార్ కార్డు మరియు ఆయా క్రీడలకు సంబంధించినటువంటి డ్రెస్ కోడ్ ను తప్పనిసరిగా పాటించవలసిందిగా కోరడమైనది. వివరాల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9347038584. స్పోర్ట్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సన్నాయి.భాస్కర్ వ్యాయామ ఉపాధ్యాయుడు సూళ్లూరుపేట నియోజకవర్గం.

25ఎర్రచందనం దుంగలు స్వాధీనం : ఒకరి అరెస్టు

విశాలాంధ్ర- చంద్రగిరి : రైల్వే కోడూరు పరిధులలో 25ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఒక స్మగ్లర్‌ను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్సు ఎస్పీ మేడా సుంద రరావు ఆదేశాల మేరకు రెండు టీమ్ లు సోమవారం రాత్రి నుంచి కూంబింగ్ చేపట్టారు. రిజర్వు ఇనస్పెక్టరు చిరంజీ వులుకు చెందిన టీమ్ రైల్వే కోడూరు సానిపాయ బేస్ క్యాంపు నుంచి వానరాసపల్లి, చిన్నాన్న చెరువు, పులిబోను మీదుగా కూంబింగ్ చేపట్టారు. సమీపంలోని చిన్నతోపుకోన వద్ద కొందరు వ్యక్తులు ఎర్రదుం గలతో తారసపడ్డారు. వారిని చుట్టుముట్టే యత్నంలో దుంగలు పడేసి పారిపోయారు. అయితే తమిళ నాడు తిరువన్నామలై జిల్లాకు చెందిన గోవిందస్వామి(42)ని పట్టుకున్నారు. ఆ ప్రాంతంలో 10ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా రిజర్వు ఇనస్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డి టీమ్ చంద్రగిరి బాకారాపేట వద్ద కూంబింగ్ చేపట్టింది. నాగపట్ల అన్నదమ్ముల బండ మీదుగా కూంబింగ్ చేపట్టారు. కరివేపాకులకోన వద్ద కొంతమంది ఎర్రచందనం దుంగలతో తారసపడ్డారు. టాస్క్ ఫోర్సు పోలీసులను చూడగానే వారు దుంగలు పడేసి పారిపోయారు. ఆప్రాంతంలో 15ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 25దుంగలు 627కిలోలు ఉండగా, వీటి విలువ రూ.60లక్షలు ఉంటుందని ఎస్పీ మేడా సుందరరావు తెలిపారు. పారిపోయిన వారి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

పుస్తక పఠనంతో అపార జ్ఞానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పుస్తక పఠనంతో అపార జ్ఞానం సంపాదించవచ్చునని మండల విద్యాశాఖాధికారిణి భువనేశ్వరి అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పట్టణంలోని ప్రధాన గ్రంథాలయంలో మంగళవారం పుస్తక పఠనంపై పాఠకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భువనేశ్వరి మాట్లాడుతూ అంబేద్కర్ పుస్తక పఠనం ద్వారా ఎంతో మేథాశక్తిని సంపాదించినట్లు పేర్కొన్నారు. ప్రపంచంలో అంబేద్కర్ సందర్శించని గ్రంథాలయమే లేదంటే అతిశయోక్తి కాదన్నారు. అందుకే అతి పెద్దదైన భారతదేశ లిఖితపూర్వక రాజ్యాంగాన్ని సులభంగా రచించ గలిగినట్లు ఆమె చెప్పారు. ప్రతి ఒక్కరూ నిత్యం పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రధానంగా విద్యార్థులు పుస్తక పఠనంతో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారులు లావణ్య, హరికృష్ణ, ఉపాధ్యాయులు వెంకట్రామయ్య, సులోచన, సీఆర్పీ మునిమోహన్, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం



విశాలాంధ్ర - ఏర్పేడు: మండలంలో గడప గడపకు మన ప్రభుత్వంకార్యక్రమంలో భాగంగా ఏర్పేడు మండలం వికృతమాల సచివాలయం పరిధిలోని వికృతమాల గ్రామంలో పర్యటిస్తున్న బియ్యపు మధుసూధన్ రెడ్డి బ్రహ్మారథం పట్టిన ప్రజలు. జగనన్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నా యంటూ జనం మెచ్చుకోలు. ప్రతి గడపలో హారతులు పడుతూ పూల వానతో స్వాగతం పలికిన ప్రజలు. దుష్ట చతుష్టయం ఎన్ని ఆరోపణలు చేసిన 2024లో జగనన్నకు అండగా ఉంటామని భరోసా .ఏర్పేడు మండలంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి జనం పెద్ద ఎత్తున హాజరై బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా జగనన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని అలాగే అర్హత ఉండి పథకాలు అందని లబ్ధిదారులకు వెంటనే ఆ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి గున్నేరి కిషోర్ రెడ్డి, తిరుమలయ్యా, గీత, వైస్ జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, సింగల్ విండో చైర్మన్ జనార్దన్ యాదవ్, సర్పంచ్ రుక్మిణి, రామ్మూర్తి, ఢిల్లీ బాబు, ఎంపీటీసీ రవి, గురునాథం, గెరాట రెడ్డి, రమణయ్య యాదవ్, చంద్ర, గురువా రెడ్డి, ఎల్లా రెడ్డి, గిరి, ముని రెడ్డి, కేసవులు, బత్తిశెట్టి, మణి, చలపతి, బుల్లయ్య కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

ప్రజలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసు వారిదే:డిఐజి

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : అలిపిరి పోలీస్ స్టేషన్ ను అనంతపురం రేంజ్ డి.ఐ.జి రవి ప్రకాష్ తిరుపతి జిల్లా యస్.పి పరమేశ్వర రెడ్డి తో కలసి వార్షిక తనిఖీల్లో భాగంగా నిర్వహించారు.వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డ్ లను తనికి చేసి, అలిపిరి పోలీసుల పనితీరుపై ఆరా తీశారు. అలిపిరి స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పోలీస్ తమ కర్తవ్యాన్ని చిత్త శుద్ధితో నిర్వర్తించాలని సూచించారు. అనంతరం డిఐజి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రాల నిలయమైన తిరుపతిలో నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పోలీసులకు సూచించినట్లు చెప్పారు. తల్లిదండ్రులు, విద్యా సంస్థలు, హాస్టల్ యాజమాన్యం వారు పిల్లలకు జీవితం యొక్క విలువలను, లోటుపాట్లను తెలియజేయాలి. అప్పుడే కొంతమేర కొన్ని దురలవాట్లను దూరం చేయగలుగుతాము. పోలీస్ వారు సకాలంలో స్పందించి వెళ్లి తీసుకొని వచ్చారు కాబట్టి సరిపోయింది. అదే వాళ్ళు సంఘ విద్రోహ శక్తులు చేతుల్లోకి వెళ్లి ఉంటే పరిస్థితి వేరే గా ఉండేది ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తల్లిదండ్రులు, స్కూల్ యాజమాన్యం బాధ్యత తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి లాండ్ అండ్ ఆర్డర్ కులశేఖర్ , క్రైమ్ విమల కుమారి, ఈస్ట్ మురళీకృష్ణ, సి.ఐ లు అబ్బన్న, డి.సి.ఆర్.బి చంద్రశేఖర్ పిళ్ళై, యస్.ఐ లు ఇమ్రాన్, జయచంద్ర, చిన్న రెడ్డప్ప మరియు గ్రామ వార్డు సచివాలయ మహిళా పోలీసులు పాల్గొన్నారు.

మండలంలో పలుచోట్ల జెడ్పీ సిఇఓ ఆకస్మికంగా తనిఖీలు

విశాలాంధ్ర - వి.కోట: మండలంలో మంగళ వారం చిత్తూరు జిల్లా పరిషత్ సీఈవో పి. ప్రభాకర్ రెడ్డి పలు చోట్ల ఆకస్మికంగా తనిఖీలు చేశారు. మండల కేంద్రంలోని లోని జడ్పీ విశ్రాంతి భవనం చేరుకున్న ఆయన విశ్రాంతి భవనం పరిశీలించారు. విశ్రాంతి భవనంలో చేపట్టాల్సిన మరమ్మతులను స్థానిక అధికారుల కు తెలియజేశారు. అనంతరం పట్రపల్లి జడ్పీ హైస్కూల్ చేరుకున్న ఆయన అక్కడ జరుగుతున్న నాడు- నేడు పనులను పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలని పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఉపాధ్యాయులతో అన్నారు. అక్కడ నుండి , దాసార్లపల్లి సచివాలయానికి చేరుకొని రికార్డులు తనిఖీ చేసిన ఆయన ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు సమయానికి లబ్ధిదారులకు అందేలా చూడాలని అలాగే కార్యాలయపు సేవల కోసం వచ్చే వారికి త్వరితగతిన పనులు చేసి పంపాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ .కె .ఎన్ .బాలాజీ , మండల ఇంజనీరింగ్ అధికారి శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్, పాఠశాల హెడ్ మాస్టర్ , ఇంజనీరింగ్ అసిస్టెంట్ అనిత, వెల్ఫేర్ అసిస్టెంట్ చిన్ని తదితరులు పాల్గొన్నారు.అనంతరం దాసార్లపల్లి గ్రామ సచివాలయము ను ఆకస్మికంగా తనిఖీ చేసారు.గ్రామ సచివాలయము నందు పలు రికార్డులు ,రిజిస్టర్లను తనిఖీ చేసిన పిదప అందుబాటులో వున్న గ్రామ సచివాలయ సిబ్బందితో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - కార్వేటినగరం: మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన సీ. రవి కొన్నాళ్లుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఆదివారం మృతి చెందిదారు. సమాచారం అందుకున్న ఎంపీపీ లతబాలాజీ , సర్పంచ్ భారతి కలసి మంగళవారం మృతి చెందిన రవి భార్య బుజ్జికి రూ. 10 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వైఎస్సార్ భీమా కింద మృతి చెందిన కుటుంబానికి ప్రభుత్వం రూ. లక్ష అందించి ఆదుకుంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి గర్భం నుంచి నూరేళ్లు నిండిన వారి వరకు ఆర్థిక సహాయం అందిస్తూ ప్రజల జీవనోపాధికి భరోసాగా నిలుస్తున్నారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ జగనన్న వెంటే ఉండాలని, ఆయనకు బ్రహ్మరథం పట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ,మండల కన్వీనర్ ధనంజయవర్మ, వైఎస్సార్సీపీ నాయకుడు. ధనశేఖర్ వర్మ,దన్ రాజ్ పలువురు పాల్గొన్నారు.

వారపుసంత పనులను వేగవంతం చేయండి

విశాలాంధ్ర -ఐరాల :ఐరాల మండల కేంద్రంలోని వారపు సంత జరిగే ప్రదేశంలో మార్కెట్ యార్డ్ పక్కాభవనం నిర్మించుటకు జిల్లా పరిషత్ ఫండ్స్ 25 లక్షలతో నిర్మించనున్నారు. ఈ సందర్భంగా వైయస్సార్సీపి సీనియర్ నాయకులు పూజారి మోహన్ రెడ్డి పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్ నాయుడుతో వీక్లీ మార్కెట్ యార్డ్ పక్కా భవనాలు వేగవంతం చేయాలని సూచించారు. అలాగే ప్రస్తుతం వర్షాకాలంలో రైతులు అనేక ఇబ్బందులు గురవుతున్నారు కావున వారి సౌకర్యార్థం వేగవంతంగా పనులు జరగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లతా రాజేష్ రెడ్డి, ఎక్స్ సర్పంచ్ నాగరాజు, 35 ఎల్లంపల్లి సర్పంచ్ మల్లీశ్వరి రాజేంద్ర, కో ఆప్షన్ మెంబర్ అరూల్ భాషా, వేణు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ విధానంతో గ్రామస్తులకు సంపూర్ణ వైద్య సేవలు

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ విధానంతో వైద్య సేవలు ఇంటివద్దకే అందుతున్నా యని వైద్యధికారిణి షమామ రెహమాన్ అన్నారు. పులిచెర్ల మండలం దేవళంపేటలో మంగళ వారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా వైద్యదికారిణి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని సద్వినియోగం చేసుకోని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నారు .అనంతరం గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి వినయ్, పీ హెచ్సి శ్రీదేవి, సిహెచ్ఓచంద్రమణి, ఏఎన్ఎం స్వర్ణలత , డీఈవో దివ్య, ఏం.ఎల్.హెచ్.పిలు చంద్ర, జబిన్తాజ్ హెల్త్ అసిస్టెంట్ కిషోర్, ఆశా కార్యకర్తలుకళారంజని,శివరాణి, ప్రేమలత పాల్గొన్నారు.

స్వాత్మ నందేంద్ర సరస్వతీ స్వామి ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం అతిథి గృహం నందు పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే బాబు శ్రీ శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ స్వాత్మ నరేంద్ర సరస్వతీ స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పై స్వామివారితో చర్చించి, ఆలయ వ్యవస్థలను పటిష్టం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి,ఈవో రాణా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - ఐరాల: 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో సందర్భంగా ఐరాల గ్రంథాలయ లో గ్రంథాలయ అధికారి బి. సుజాత ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు పూజారి మోహన్ రెడ్డి, ఎక్స్ సర్పంచ్ నాగరాజు, 35 ఎల్లంపల్లి ఎంపీటీసీ లతా రాజేష్ రెడ్డి, సర్పంచ్ మల్లీశ్వరి రాజేంద్ర, కో ఆప్షన్ మెంబర్ హారుల్ భాష తదితరులు పాల్గొని పుస్తక ప్రదర్శనను తిలకించి, పుస్తకాలు చదవడం వలన ఎంతో విజ్ఞాన వస్తుందని హితోక్తులు పలికారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి సుజాత వారికి సాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఐరాల నందు పుస్తక ప్రదర్శన నిర్వహించి పుస్తకాలు మన నేస్తాలు, పుస్తక పఠనం వలన చాలా లాభాలు ఉన్నాయని ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు మెంబర్షిప్ చేసుకొని గ్రంథాలయంలో సభ్యులుగా జాయిన్ కావాలని తెలిపారు.

ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించండి : కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు: జిల్లాలో ప్రస్తుతం ఉన్న ఉద్యాన పంటల సాగుకు అదనంగా రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందేందుకు అవకాశం ఉన్న ఉద్యాన పంటల సాగుకు సంబంధించిన అవగాహన తీసుకురావాలని జిల్లా కలెక్టర్ యం. హరినారాయణన్ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డిని ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ చాంబర్ నందు ఉద్యాన శాఖకు సంబంధించి పథకాల అమలు తీరు తదితర అంశాల పై జిల్లా కలెక్టర్ ఉద్యానవన శాఖాధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యాన పంటల సాగుకు రైతులు బిందు, తుంపర్ల సేద్యం పరికరాలను వినియోగిస్తున్నారని, దీనితో పాటు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందేలా రైతులకు సచివాలయాల్లోని హార్టి కల్చర్ వెల్ఫేర్ అసిస్టెంట్ల ద్వారా మరింత అవగాహన తీసుకురావలసిన అవసరం కలదన్నారు. జిల్లాలో కూరగాయల సాగును కూడా ప్రోత్సహించాలని సూచిస్తూ ఉద్యాన పంటల సాగు క్రింద ఉన్న విస్తీర్ణాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. తమిళనాడుకు చెందిన క్రిష్ణగిరి నందు టమాటో, మ్యాంగో, కోకోనట్ కు సంబంధించి సోలార్ డ్రయర్లతో డ్రీహైడ్రేషన్ సాగుకు సంబంధించిన పద్ధతులను అధ్యయనం చేయాలని ఉద్యాన శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం పై మరింత అవగాహన తీసుకుని వచ్చేందుకు స్వయం సహాయక సంఘాల మహిళలతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని ఈ పథకం ను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఎక్కువ మంది ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని, ఈ పథకంను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు డిఆర్డిఏ, మెప్మా శాఖల సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. జిల్లాలో 1,51,000 ఎకరాలలో ఉద్యాన పంట సాగు ఉండగా అందులో 1,24,000 ఎకరాలు పండ్ల తోటల పెంపకం కలదని ఇందులో భాగంగా 24 మండలాల్లో 52,000 హెక్టార్లలో మామిడి పంట సాగు అవుచున్నదని, టమోటా సాగు విస్తీర్ణం కూడా ఎక్కువ కలదని, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ ఇరిగేషన్ అండ్ అగ్రికల్చర్ ట్రాన్స్ఫర్మేషన్ ప్రాజెక్ట్, ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ అండ్ లైవ్లీ హుడ్ ఇంప్రూవ్మెంట్ ప్రాజెక్ట్, మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆఫ్ హార్టికల్చర్ పథకాలు అమలవుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం 2022-23 సంవత్సరంలో ఏపిఎంఐపి ద్వారా 9,800 హెక్టార్లలో పంట సాగుకు అవసరమైన బిందు, తుంపర్ల సేద్య పరికరాలు అందజేసేందుకు ఆమోదం తెలిపారని, ఉద్యాన శాఖ అధికారి కలెక్టర్ కు వివరించారు.

పెనుమూరులో తహశీల్దార్ చేతులు తడపాల్సిందేనా తల్లీ ..!!

విశాలాంధ్ర-వెదురుకుప్పం: రెవెన్యూ శాఖలో పనులు కావాలంటే లంచాలు ఇవ్వాల్సిందే..ఇస్తే గాని రికార్డులు తెరుచుకోవనే నానుడి.సరిగ్గా పెనుమూరు తహసిల్దార్ కార్యాలయం లో మంగళవారం అదే జరిగింది.ఈ సంఘటన వీడియో దృశ్యాలు సోషల్ మీడియా ద్వారా చక్కర్లు కొడుతూ ఆశాఖ అభాసుపాలవుతోంది.వివరాల లోకి వెళితే..పెనుమూరు మండల తహశీల్దార్ రమణి ఓ రైతు నుంచి 5000 రూపాయలు లంచం ఇస్తే పనులు చేస్తామని ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ క్రమంలో మరోసారి ఆమె దగ్గరకు పనులు కోసం వచ్చిన రైతు లంచం తక్కువగా ఇచ్చారని ఒప్పుకున్న మొత్తము రూపాయలు ఇవ్వాల్సిందేనని బహిరంగంగా డిమాండ్ చేశారు. చివరగా పూర్తి డబ్బులు చెల్లించి తమ సిబ్బంది ద్వారా చేసుకోవాలని ఆమె చెప్పడం కొసమెరుపు.ఈ వైనాన్ని రైతులు వీడియో దృశ్యాలను రికార్డ్ చేసి సోషల్ మీడియాకు షేర్ చేశారు. దీంతో ఒక్కసారిగా వైరల్ కావడంతో జిల్లా అధికారులు దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో రైతులను లంచం డిమాండ్ చేస్తూ వీడియోలు ద్వారా అడ్డంగా దొరికిపోయిన తహశీల్దార్ పై జిల్లా పాలన అధికారి హరినారాయణన్ శాఖాపరమైన చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం.ఏదేమైనా బాధ్యతాయుతమైన తహశీల్దార్ బహిరంగంగా తమ కిందిస్థాయి సిబ్బంది ముందే రైతులను లంచాలు డిమాండ్ చేయడం పలు విమర్శలకు దారి తీస్తుంది.కొద్దిమంది అవినీతి అధికారుల వల్ల ఆ శాఖలో నిజాయితీపరులైన అధికారులకు తలవంపులు వస్తున్న పరిస్థితి. రైతులు రికార్డు చేసిన వీడియోల దృశ్యాలు ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాలు కోసం కక్కుర్తి పడే కొందరు అధికారుల తీరుకు అద్దం పడుతూ అపహాస్యం చేస్తోంది.లక్షలాది రూపాయలు ప్రభుత్వం నుంచి జీతాలు పొందుతూ లంచాలు డిమాండ్ చేస్తూ అవినీతి కి పాల్పడే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

లెప్రసి పై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర- పలమనేరు : పలమనేరు రూరల్ మండలంలోని పెంగరగుంట గ్రామంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మల్లికార్జున రెడ్డి ఎంపీడీఓవిద్యాసాగర్ మండలంలో 15 -11-22నుంచి 5-12-22 వరకు లేప్రసి కాసెస్ డిటెక్షన్ క్యాంపులు 26 టీమ్స్ గా ప్రతి ఇంటికి పోయి చర్మం పై మచ్చలు అనగా శరీరానికి భిన్నంగా ఎరుపు వర్ణము రాగి రంగు మచ్చలు కళ్ళు మూత పడక పోవడము స్పర్శ లేని బొబ్బలుకణితలు మొదలగు ఎటు వంటి అనుమానం ఉన్న ఆరోగ్య సిబ్బంది మీ ఇంటికి సర్వే కు వచ్చి నపుడు చెప్పాలని ప్రజల్లో ఈ విషయాన్ని తీసుకు పోయి సర్వేలో ప్రజలు అందరూ సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలఆరోగ్య విస్తారణాధికారి జయశంకర్, సింగిల్ విండో ప్రెసిడెంట్ రాజారెడ్డి, ఆరోగ్య సిబ్బంది, రాధాకృష్ణ, కైరున్,ఆశాలు సెల్వి, ఉమ,ప్రజలు పాల్గొన్నారు

సూపర్ స్టార్కు ఘన నివాళులు

విశాలాంధ్ర - వి.కోట : ప్రముఖ నటులు సూపర్ స్టార్ కృష్ణ పరమ పదించడంతో మండల సూపర్ కృష్ణ అభిమాన సంఘం ఆయనకు ఘన నివాళులర్పించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ప్రత్యేక పందిరి వేసి సూపర్ స్టార్ కృష్ణ చిత్రపటం ఉంచి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా పరిషత్ ఛైర్మెన్ జి. శ్రీనివాసులు తో పాటు మండలంలోని పలు ప్రముఖులు సైతం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధా తప్త హృదయంతో సూపర్ స్టార్ కృష్ణ ను స్మరించుకున్నారు మండల కృష్ణ అభిమానుల సంఘం అధ్యక్షులు దవనం భక్త మాట్లాడుతూ సినీ పరిశ్రమలో ఎన్నో కొత్త అధ్యాయాలను ఆయన తీసుకొచ్చారు పేర్కొన్నారు. కార్యక్రమంలో అభిమానులు ఏ. నాగరాజేంద్ర, మా అన్న దాన సేవా సమితి అధ్యక్షులు వేణు, జయచంద్రా రెడ్డి పాల్గొన్నారు.

అంగన్వాడి సెంటర్ను పరిశీలించిన ఎస్బిసిసి జిల్లా కోఆర్డినేటర్

విశాలాంధ్ర - ఐరాల : కలెక్టర్ ఆదేశాల మేరకు ఐరాల మండల పరిధిలోని పొలకల పంచాయతీ పి. రెడ్డివారిపల్లి ఎంపీపీ స్కూలు మరియు అంగన్వాడి సెంటర్ ను మంగళ వారముఎస్ బి సి సి కోఆర్డినేటర్ గాంధీ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్లు కు ప్రభుత్వ పథకాలు అన్ని అందజేయాలన్నారు. అలాగే ఆయుష్మాన్ భారత్ కు సంబంధించి అందరూ అర్హులను గుర్తించి, వారిని పీఎం జేఏవై యాప్ లో నమోదు చేయాలని అన్నారు. అనంతరం బాల్య వివాహాలు మరియు రక్తహీనత పై కల్పించారు. తరువాత విద్యార్థిని విద్యార్థులు చేతులు పరిశు భ్రతపై అవగాహన కల్పించారు. స్కూల్ డ్రాప్ ఔట్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రంను సందర్శించి పిల్లలతో సరదాగా గడిపి తరువాత పిల్లల చేతుల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. అనంతరం మహిళా పోలీసు వాణి, వెల్ఫేర్ అసిస్టెంట్ పవన్ కుమార్, ఏఎస్ఎం హైమా, పిల్లలకు రక్తహీనత పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయురాలు రేఖ,సచివాలయ సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్ ఆదిల్ బాషా, అంగన్వాడీ కార్యకర్త మరియు సిబ్బంది పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్బు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-తిరుపతి: మంగళవారం రోజున సాయంత్రం ఐదు గంటలకు తిరుపతి లయన్స్ క్లబ్బు అధ్యక్షులు భీమినేని మునికృష్ణ నాయుడు ఆధ్వర్యంలో స్థానిక తిరుపతి లోని జీవకోన దగ్గర క్రాంతి నగర్ నందు గల నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవాశ్య విద్యాలయ అనాధ బాలికల వసతి సముదాయం నందు సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో అధ్యక్షులు మాట్లాడుతూ సేవ చేయడం లో ఉన్న సంతృప్తి ఎందులోనూ లేదన్నారు. బాలల దినోత్సవంను పురస్కరించుకొని ఈరోజు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు అధ్యక్షులు మునికృష్ణ నాయుడు, కార్యదర్శి చిత్ర మోహన్ ,ట్రెజరర్ ముబారక్ బాషా, డిస్టిక్ క్యాబినెట్ అడిషనల్ సెక్రటరి రాజేంద్రప్రసాద్, సభ్యులు మోహన్ సుందరం, లోకేష్ బాబు, సాకం కృష్ణమూర్తి వసతి సముదాయం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 70 మంది బాలికలకు 30 వేల రూపాయలు విలువ చేయు వస్తువులు ఉచితంగా క్లబ్బు తరపున అందించడం జరిగినది.

న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఎల్ సి ఏజంట్ల వినూత్న ధర్నా

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఎఐసి ఏజెంట్లు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు వినూత్నరీతిలో నిరసన ధర్నాచేపట్టారు. ఎల్ఐసి ఏజంట్ల యూనియన్ సెంట్రల్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు దేశంలోని అన్ని ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయాలలో ధర్నా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా సెప్టెంబరు 1వ తారీఖ్ నుంచి ఈ రోజు వరకు అంచెలంచెలుగా శ్రీకాళహస్తి జీవిత బీమా సంస్థ నందు ఏజంట్లు వినూత్న రీతిలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ధర్నాలో భాగంగా మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్థానిక బ్రాంచ్ ఆవరణంలో శాంతియుత ధర్నాను చేపట్టారు. భారీ ఎత్తున నినాదాలు చేశారు. పాలసీదారులకు మరియు ఏజెంట్ల యొక్క న్యాయమైన డిమాండ్ల సాధన కోసం తప్పనిసరి పరిస్థితుల్లో భారతదేశంలోని అన్ని యూనియన్లు ఒక తాటి మీదకు వచ్చి, జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా జరుగుతోంది. పాలసీదార్లకు పాలసీలపై ఇచ్చే బోనస్ రేట్లు పెంచుట, పాలసీదారులు చెల్లించే అలస్య వడ్డీ రేట్లు పై విధించే జీఎస్టీని పూర్తిగా రద్దు చేయుట, పాలసీదారునికి పాలసీ లోన్ వడ్డీ రేట్లను తగ్గించుట, ఏజెంట్లకు గ్రూప్ ఇన్సూరెన్స్ ను 25 లక్షలు వరకు పెంచుట, ఏజెంట్ల అందరికి మెడిక్లెమ్ ని వర్తింపజేయుట, ఏజెంట్లకు టర్మ్ ఇన్సూరెన్స్ ను పెంచుట, ఏజంట్లకు సెంట్రల్ స్థాయిలో ఏజెంట్ల వెల్ఫేర్ నిధిని ఏర్పాటు చేయుట, ఏజెంట్ల పిల్లల చదువులకు లోన్ ఇచ్చుట, సుగమ్ పోర్టబుల్ వ్యవస్థను పూర్తిగా రద్దు చేయుట తదితర తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించని యెడల అంచెలంచెలుగా ధర్నాను తీవ్రం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సన్నారెడ్డి నారాయణ రెడ్డి, మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, డి. శ్రీమన్నారాయణ, మేర్లపాక చిట్టి, జమళ్ల రామచంద్రయ్య యాదవ్, యాచమనేని బాబూరావు, కావాలి గోపి గౌడ్, పసుపులేటి రాధాకృష్ణయ్య, ఈ. హరిబాబు, ఏ. చెంగయ్య, కె. మస్తానయ్య, సుండి రామచంద్రరెడ్డి, నెల్లూరు సుబ్రమణ్యం, కె. పద్మనాభయ్య, కె.నాధముని, ఈ. మేఘశ్యామ్, దాచేపల్లి రాజయ్య, సుధాకర్ నాయుడు, యం. మునిరాజ, వి.వి. సుబ్బారావు, షేక్ జిలానీ, అర్జున్ సుబ్రమణ్యం, జలగం శ్రీనివాసులు, వి.ఈశ్వరయ్య, షేక్ తోషిభ, రమణమ్మ, బి.ఏ. ప్రసాద్, కునాటి ఈశ్వర్, వెంకయ్య, మునిరెడ్డి, రాంబాబు, కె.శివప్రసాద్, కె.మాధవి, బుజ్జి సుబ్రహ్మణ్యం,ప్రసాద్, ఎన్.పెంచలయ్య, మొదలైనవారు పాల్గొన్నారు.

యండి.హెచ్. ట్రస్టు ద్వారా విద్యార్థులకు ప్రోత్సాహకాలు

విశాలాంధ్ర - వి.కోట: మండలలానికి చెందిన ఎం. డి. హెచ్. ఎడ్యుకేషనల్, ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పవన్ కల్యాణ్ స్థానిక కరిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. బాలల దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల లో ఉత్తమ ప్రతిభ కనబరచిన 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థుల్లో అకడమిక్ నందు మంచి ఉత్తీర్ణత సాధించిన 20 మంది విద్యార్థులకు ప్రతిభా అవార్డులు అందించారు. అలాగే గత సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా మొదటి. మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు వరుసగా రూ, 2116/- రూ, 1516/- రూ, 1016/- ల నగదుతో పాటు మెడల్స్, సర్టిఫికెట్లు, మొమెంటోలు అందజేశారు. బాలల దినోత్సవం సందర్భంగా గత కొన్ని రోజులుగా పాఠశాలలో సాంస్కృతి కార్యక్రమాలు,క్రీడా పోటీలు నిర్వహించి వాటిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయుల బృందంచే బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేంద్ర రావు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పెరటి కోళ్లు పంపిణి

విశాలాంధ్ర-పలమనేరు : పలమనేరు రూరల్ మండలంలోని బ య్యప్ప గారి పల్లె పంచాయతీ పరిధిలోని మహిళా సమైక్య ఆధ్వర్యంలో 120 యూనిట్స్ 1 యూనిట్ కు 11 కోళ్ల బి పెట్టెలు3 పుంజులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పలమనేరు రూరల్ మండల కన్వీనర్ బాలాజీ నాయుడు ఆధ్వర్యంలోఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జమ్మ ఎర్రయ్య, ఎంపీటీసీ రమేష్, ఏపిఎం మొగిలి శ్వరయ్య, సీసీలు సంఘమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

నేడు పులిచెర్ల మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుగుణమ్మ తెలిపారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని ఆమె కోరారు.

వాహనాల తనిఖీ

విశాలాంధ్ర-పాలసముద్రం: మండలంలోని బలిజ కండిగ కూడలిలో మంగళవారం నాడు ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా ఆయన వాహనదారులతో మాట్లాడుతూ వాహనంలో అతివేగంగా వెళ్లరాదని అదేవిధంగా వాహనానికి సంబంధించిన దస్తావేదులు వాహనంలో ఉంచుకోవాలని హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం వల్ల ప్రాణ నష్టం తగ్గించవచ్చునని ఆయన అన్నారు తరువాత డాక్యుమెంట్స్ లేని వాహనాలకు జరిమానా విధించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బంగారమ్మకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - కార్వేటి నగరం: కార్వేటి నగరంలోని శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అభిషేకాలు పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వివిధ గ్రామాల నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులు అమ్మవారికి పొంగళ్ళు పెట్టి మొక్కులు తెచ్చుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై భక్తులు తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక అలంకరణలు అమ్మవారు

తవళంలో వనభోజనం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- కార్తీక మాసం మంగళవారం తవళం లో బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘ నాయకులు మాట్లాడుతూ వన భోజనాలతో బ్రాహ్మణ కుటుంబాలలో అనురాగం నెలకొంటుందని అన్నారు. అనంతరం పురోహితులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్రాహ్మణ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు రాజశేఖర్ దీక్షితులు, పులిచెర్ల మండలం బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు అనంత కుమార్ ఆచార్యులు, వాసు దేవశర్మ, మంజునాథ శర్మ, వివిధ ప్రాంతాల నుంచి పురోహితులు పాల్గొన్నారు.

సుబ్రమణ్య స్వామి ఆలయంలో అభిషేకాలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరంలో స్కంద పుష్కరిణి సమీపంలోనే కుమారగిరి కొండపై వెలసివున్న శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభిషేకాల అనంతరం ప్రత్యేక పుష్పాలతో స్వామి వారి కాలంకరించి భక్తులకు దర్శనం ఏర్పాటు చేశారు. వివిధ గ్రామాల నుండి స్వామివారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కేశవరెడ్డి, కమిటీ సభ్యులు పైని రెడ్డి కుమార్ ఆచారి, కుప్పా రెడ్డి భక్తులు తదితరులు పాల్గొన్నారు

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర- పలమనేరు : గ్రంథాలయం పుస్తక ప్రదర్శనను నిర్వహించామని గ్రంథాల అధికారి హేమ కుమార్ తెలిపారు. మంగళవారం గ్రంథాలయంలో విద్యార్థులకు సంబంధించినటువంటి పోటీ పరీక్షలు పుస్తకాలు చిన్నపిల్లల సంబంధించినటువంటి కథల పుస్తకాలు విద్యా కు సంబంధమైన పుస్తకాలు నిఘంటువుల పెద్దలకు సంబంధించినటువంటి పురాణ ఇతిహాస పుస్తకాలు ఇతర పుస్తకాలను ప్రదర్శనలో పెట్టడం జరిగింది. ఈ ప్రదర్శనకు విద్యార్థులు పాఠకులు పుర ప్రజలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పుస్తక ప్రదర్శన ప్రారంభించిన ప్రిన్సిపాల్

విశాలాంధ్ర కార్వేటినగరం :కార్వేటినగరంలోని గ్రధాలయంలో మంగళవారం ఎర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాలసుబ్రమణ్యంరాజు ప్రారంభించారు. జిల్లా గ్రంధా లయ సంస్థ చైర్మన్ మధు బాల ఆదేశాలు మేరకు ఎర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రిన్సిపాల్ మాట్లా డుతూ ఈ పుస్తక ప్రదర్శన గురించి విద్యార్థులకు వివరించారు. గ్రూప్ వన్, గ్రేడ్ టు, గ్రూప్ త్రి, గ్రూప్ ఫోరు, సంబందించిన పుస్తకాలు జనరల్ నాలెడ్జి సంబంధించిన పుస్తకాలు, మత గ్రంథాలు, రామాయణం, భగవద్గీత, ఖురాన్, బైబిల్,వేదాలు, ఉపనిషత్తులు మొదలగు పుస్తకాల గురించి వివరించారు. విద్యార్థులు చిన్నప్పటినుండి గ్రంథాలయ పుస్తకాలు చదవడం అలవరచు కున్న భవిష్యత్తుకు గ్రంథాలయాలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి శంకర్ బాబు, మునిరత్నం, అధ్యాపకులు వెంకటేశ్వర్లు, జనార్ధన్, రాఘవేంద్ర రాజు,విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై దృష్టి సారించండి

విశాలాంధ్ర-పాలసముద్రం: మండలంలో మంగళవారం నాడు ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిలతో నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో విద్యావతి మాట్లాడుతూ వర్షాకాలం కాబట్టి గ్రామంలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని తరచూ నీటి ట్యాంకులను శుభ్రపరచాలని అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఇంటి దగ్గర శుభ్రంగా ఉంచుకొని విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని అదేవిధంగా జగనన్న ఇల్లు నిర్మాణం త్వరగా పూర్తి చేసుకునే విధంగా లబ్ధిదారులకు సూచించాలన్నారు తమ విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

భరతనాట్యంలో హర్షిత ప్రతిభ

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీ పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయ ఆధ్వర్యంలో ఇటీవల తిరుపతిలోని ఎస్వీ డ్యాన్స్ అండ్ మ్యూజిక్ కళాశాల నిర్వహించిన రాష్ట్రస్థాయి భరతనాట్యం సర్టిఫికెట్ కోర్స్ పరీక్షల్లో శ్రీకాళహస్తికి చెందిన హర్షిత సూర్యకుమార్ విశేష ప్రతిభ కనబరిచింది. రాష్ట్ర నలుమూలల నుంచి అనేక మంది విద్యార్థులు ఈ పరీక్షల్లో పాల్గొన్నారు. దీనిలో శ్రీకాళహస్తి వాస్తవ్యురాలు హర్షిత సూర్యకుమార్ (75 శాతం పైన మార్కులు సాధించి ఉత్తీర్ణురాలు అయింది. కళాశాలకు, గురువులకు తన ప్రతిభతో గుర్తింపు తెచ్చింది. అనేకమంది విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొని వారి ప్రతిభను కనపరిచారు. ఈమె ఎస్వి డ్యాన్స్ అండ్ మ్యూజిక్ కళాశాల భరతనాట్య ఉపాధ్యాయులైన గురువు రవి సుబ్రహ్మణ్యం, శాంతిలక్ష్మి వారి వద్ద శిక్షణ పొందింది.

తల్లిదండ్రుల ప్రోత్సాహంతో గురువుల ఆశీర్వాదంతో మంచి మార్కులతో ఉత్తీర్ణురాలయ్యానని హర్షిత సూర్యకుమార్ సంతోషం వ్యక్తపరిచింది. నటరాజ నిలయమైన శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని కృప తో సాధించిన ఘనత ఇది అని ఆమె అన్నారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

సూపర్ స్టార్ కృష్ణ మృతికి సంతాపం

విశాలాంధ్ర - తిరుపతి: సుప్రసిద్ధ సినీనటుడు కృష్ణ మృతికి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య ఒక ప్రకటనలో సంతాపాన్ని తెలిపారు. తొలి ప్రఖ్యాత నటులు ఎన్. టి.ఆర్,ఎ ఎన్ ఆర్ తర్వాత శోభన్ బాబు,కృష్ణ ఒకే సారి వచ్చి సినిమా పరిశ్రమలో గొప్ప నటులుగా ఎదిగారు. తొలి దశలో ప్రజానాట్యమండలి కళాకారునిగా పనిచేశారు.స్వాతంత్ర్య పోరాటంలో సాయుధ పోరాట మార్గాన్ని ఎంచుకొన్న మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు సినిమా తీసి పాత్ర పోషించిన కృష్ణ ఆ తర్వాత తిరుగు లేని నటునిగా ఎదిగి సినిమా రంగంలో నూతన సాంకేతిక పద్ధతులను చొప్పించి కొత్త వరవడిని ప్రవేశపెట్టిన ఘనత కృష్ణకే దక్కింది.సామాజిక, రాజకీయ మార్పుకోసం ప్రజల ను చైతన్య పరిచే అనేక సిని మాలు స్వయంగా నిర్మించి నటించారు.ఆయన మరణం చలన చిత్రపరిశ్రమకు తీరనిలోటు.ఆయన మృతికి సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.

విశ్వ విద్యాలయాల మధ్య ఉన్న వైన్‌షాప్‌ను తరలించేంతవరకు

పోరాటం కొనసాగిస్తాం

- సిపిఐ జిల్లా కార్యదర్శి. పి. మురళి

విశాలాంధ్ర - తిరుపతి: తిరపతి ఇంద్రానగర్ విశ్వవిద్యాలయాల మధ్య ఉన్న వైన్ షాప్ ను తరలించేంతవరకు పోరాటం కొనసాగిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య (ఎన్ఎఫ్ఐ డబ్ల్యు)ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం 5 గంటలకి టౌన్ క్లబ్ ఎదురుగా ఉన్న వైన్ షాప్ వద్ద రోడ్డుకు అడ్డంగా కూర్చొని ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా పి. మురళి మాట్లాడుతూ తిరుపతి నడిబొడ్డున ఎస్పీ కార్యాలయం అనుకొని విశ్వవిద్యాలయాల మధ్య నిరంతరం వేలాదిమంది విద్యార్థులు సందర్శిస్తున్న ప్రాంతంలో వైన్ షాప్ పెట్టడం వల్ల స్థానికంగా ప్రజలు, విద్యార్థులు అనేక ఇబ్బం దులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యపానం నిషేధం చేస్తాం అని చెప్పి అధికారం లోకి వచ్చిన తర్వాత విచ్చలవిడిగా ప్రభుత్వమే వైన్ షాపులు ఏర్పాటు చేసి జనాలు రద్దీగా ఉన్న ప్రాంతంలో మద్యం అమ్మడం వల్ల తాగేసిన రౌడీ మూకలు ప్రజలపై దాడులు చేస్తున్నారని అన్నారు. ప్రజలకు విద్యార్థులకు ఇబ్బంది జరగకుండా వైన్ షాప్ ను తక్షణమే మార్చా లని కోరారు. వైన్ షాప్ తరలించాలని తిరుపతి జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎక్సైజ్ కమిషనర్ గారి దృష్టికి తీసుకువెళ్లిన వారు మూయించక పోవడంతో రోడ్డుకి అడ్డంగా కూర్చొని నిరసన కార్యక్రమం చేసే పరిస్థితి ప్రభుత్వం తక్షణమే తీసుకొచ్చిందని మండిపడ్డారు . వైన్ షాప్ ను మార్చకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో వైన్ షాప్ తరలించే ంతవరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య, తిరుపతి నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, ఏఐటీయూసీ నగర కార్యదర్శి ఎన్ డీ రవి, మహిళా సమాఖ్య జిల్లా అధ్య క్షులు మంజు లమ్మ, రత్నమ్మ, కే వై రాజా, ఎన్ శివ, పద్మనాథ రెడ్డి, జింక నాగరాజు, ఉదయ్ కుమార్ ,బండిచ లపతి, గోవిందస్వామి,వెంకటేష్ , ఆది,సూరి, ప్రమీల, విజయ, పార్వతమ్మ ,అలివేలమ్మ, సత్య,సరిత,లతా, ప్రవీణ్, వినయ్,ప్రసాద్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

శవాల మిస్టరీ వీడేదెన్నడో...?

- నోరు మెదపని పోలీసులు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: తూర్పు మండలాల్లో సంచలనం సృష్టించిన శవాల మిస్టరీ కేసు ఇంకా కొలిక్కి రాలేదు. ఈ మిస్టరీ ఛేధించాలని ప్రతిపక్ష పార్టీలు ఆందోళన చేసినా పోలీసులు ఎందుకో మౌనం వీడటం లేదు. ఈ కారణంగా పోలీసుల తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇందుకు సంబంధించి వివరాలు పరిశీలిస్తే... కేవీబీపురం మండలం కోవనూరు సమీపంలోని తెలుగుగంగ కాలువలో గత నెల 20వ తేదీన ఒక యువతి మృతదేహం బయట పడింది. రెండు రోజుల తరువాత అనగా గత నెల 22వ తేదీన ఏర్పేడు మండలం అంజిమేడు సమీపంలోని రాళ్లవాగులో ఒక యువ కుని మృతదేహం బయట పడింది. ఈ రెండు శవాలకు సంబంధం ఉందేమోననే అనుమానంతో కేవీబీపురం, ఏర్పేడు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. తెలుగుగంగ కాలువలో దొరికిన యువతి శవం శ్రీకాళహస్తి పట్టణం ఎన్టీఆర్ నగర్ ప్రాంతానికి చెందిన చిర్రి లలితమ్మ, ఠాగూర్ దంపతుల కుమార్తె చిర్రి చందితని మొదట అనుమానాలు వ్యక్తమయ్యాయి. అదేవిధంగా అంజిమేడు వద్ద రాళ్లవాగులోల దొరికిన శవం చంద్రితను తీసుకెళ్లిన శ్రీకాళహస్తి మండలం రామాపురంకు చెందిన వలంటీరు చంద్రశేఖర్‌ది అనిభావించారు. వీటిపై విచారణ జరపాలని తెలుగుదేశం,జనసేన పార్టీలుఆందోళనకూడాచేశారు. ఈనేపథ్యంలో గత నెల 31వ తేదీన చంద్రశేఖర్, చంద్రిత ఇద్దరూ కలసి తాము బతికే ఉన్నామంటూ... ఇద్దరం ప్రేమ వివాహం చేసుకున్నా మంటూ సెల్ఫీ వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. దీంతో చంద్రిత, చంద్రశేఖర్ బతికే ఉన్నట్లు తేలింది. దీంతో కోవనూరు దగ్గర తెలుగుగంగ కాలువలో దొరికిన యువతి శవం... అంజిమేడు వద్ద రాళ్లవాగులో దొరికిన యువకుని శవం ఎవరివనే విషయం అంతుచిక్కడం లేదు. ఈ రెండు శవాలు బయట పడి 25 రోజులు అవుతున్నప్పటికీ పోలీసుల దర్యాప్తులోప్రగతికనిపించడంలేదు. ఈ శవాల మిస్టరీ ఛేధించాలని తెలుగుదేశం పార్టీ వారు డిమాండు చేస్తున్నప్పటికీ పోలీసులు మాత్రం ఏ కారణంగానో నోరు మెదపడం లేదు.

చంద్రిత, చంద్రశేఖర్ కేసు ఏమైందో..?: ఈ ఏడాది జనవరి 10న అదృశ్యమైన వలంటీరు చంద్రశేఖర్, బాలిక చంద్రిత కేసు కూడా ఇంతవరకు ఒక కొలిక్కి రాలేదు. చంద్రశేఖర్ పై జనవరిలోనే దొరవారిసత్రం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. వివాహమైన ఓ వ్యక్తి 16ఏళ్ల బాలికను తీసుకెళ్లి 11 నెలలు అవుతోంది. గత నెల 31న చంద్రశేఖర్, చంద్రిత కలసి సెల్ఫీ వీడియో కూడా తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసినా వారి ఆచూకీ ఇంతవరకు కనుగొనలేదు. పోలీసులు దృష్టి పెడితే ప్రస్తుతం వారికి ఉన్న సాంకేతిక పరిజ్ఞానంతో చంద్రశేఖర్ ను సులభంగా పట్టుకోవచ్చు. ఎన్నో కీలకమైన కేసులను రోజుల వ్యవధిలోనే ఛేధిస్తున్న పోలీసు యంత్రాంగం ఈ కేసు విషయంలో అలసత్వం ప్రదర్శిస్తుండటం అనుమానాలకు తావిస్తోంది. తిరుపతి ఎస్పీ పరమేశ్వరరెడ్డి ఇకనైనా జోక్యం చేసుకుని శవాల మిస్టరీతో పాటు... చంద్రశేఖర్, చంద్రిత కేసును ఛేధించే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ప్రాజెక్ట్ డైరెక్టర్ జయలక్ష్మి

విశాలాంధ్ర- ఏర్పేడు: మండలం యం డి పుత్తూరు , రాజుల కండ్రిగ, కందాడు, సదాశివ పురం, గుడి మల్లం గ్రామ అంగన్వాడీ కేంద్రాలను జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ జయలక్ష్మి సందర్శించి రికార్డులను పిల్లల హాజరుపట్టికను పిల్లలకందించే ఆహారపదార్థాలను తనిఖీ చేసారు.అనంతరం పిల్లలతో మీకందరకీ ఆహారపదార్థాలు కోడిగుడ్లు అన్ని అందుతున్నాయా అని అడిగి తెలుసుకొని వారిని అక్షరమాలలోని అక్షరాలను పిల్లల పాటలను అడిగి వారిచేత చెప్పించారు.తరువాత బాలింతలకు ఆరోగ్యసూచనలను తెలియపరిచి చంటి బిడ్డల ఎదుగుదల గురించి తగు సూచనలు అందించారు.సర్పంచ్ తరచుగా అంగన్వాడీలను సందర్శించి లోటు పాటు లను తెలియచేయాలని అంగన్వాడీల అభివృద్ధికి తగిన సహాయ సహకారాలు అందించాలని కోరారు. అదే విధంగా కందాడు గ్రామంలో శ్రీమంతాలు నిర్వహించారు, సదాశివ పురంలో నాడు నేడు పనులను పర్యవేక్షించారు .ఈ కార్యక్రమంలో గుడిమల్లం చైర్మన్ నరసింహులు యాదవ్ సర్పంచ్ మోహన ప్రియ సిడిపిఓ శాంతి దుర్గ సూపరవైజర్ రేవతి పాల్గొన్నారు.

నేడు వ్యవసాయ కళాశాల విద్యార్థులతో కేంద్ర మంత్రి ముఖాముఖి

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల విద్యార్థులు, సిబ్బందితో కేంద్ర జలశక్తి శాఖమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ బుధవారం ఉదయం 8.30 గంటల నుంచి 9 గంటల మధ్య ముఖాముఖి నిర్వహించనున్నట్లు కళాశాల అసోషియేట్ డీన్ డాక్టర్ ఆర్.పి. వాసంతి మంగళవారం ఒక ప్రకటనలోతెలిపారు.శ్రీవెంకటేశ్వరవెటర్నరీకళాశాలఆడిటోరియం వేదికగా ముఖాముఖి నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో రాష్ట్రవ్యవసాయశాఖమంత్రికాకాని గోవర్ధన్ రెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యులు పి.వి.మిధున్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు సభ్యులు డాక్టర్ ఎం. గురుమూర్తి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు రెడ్డప్ప, ఆచార్య ఎన్జీరంగా అగ్రికల్చరల్ వర్శిటీ ఉపకులపతి ఆచార్య ఎ. విష్ణువర్థన్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య జి. రామారావు, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ పి. సుధాకర్, అధ్యాపకులు, శాస్త్రవేత్తలుపాల్గొంటారనితెలిపారు.స్థానికఅగ్రికల్చరల్‌కళాశాలలోవిద్యార్థులతోముఖాముఖినిర్వహించనున్నారు

ఎన్నికల సంఘం సూచనలు పాటించండి: డా.నివేదిత మోరె

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు పట్టభద్రుల నియోజకవర్గం ఓటు నమోదు కొరకు ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకున్న పట్టభద్రుల వివరాల పరిశీలన కొరకు ఎన్నికల సంఘం సూచించిన విధంగా బీఎల్వో లు దరఖాస్తు దారుల చిరునామాకు వెళ్ళి ఒరిజినల్ సర్టిఫికేట్ లను పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా కలెక్టరును శ్రీకాళహస్తి పురపాలక సంఘం 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ డాక్టర్ నివేదిత మోరె విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆమె మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏపీ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఈ నెల ఎనిమిదవ తేదీన జారీచేసిన సర్క్యులర్ మెమో సంఖ్య 874/ఎలక్షన్స్.బి/ఎ2/2022-26, తేదీ:08/11/2022 ప్రకారం పట్టభద్రుల ఓటు నమోదు కొరకు ఆన్‌లైన్‌లో చేసుకున్న దరఖాస్తులను పరిశీలనా అధికారులు/బీఎల్వో లు క్షేత్రస్థాయిలో దరఖాస్తు దారుల ఇంటి వద్దకు వెళ్ళి సంబంధిత పత్రాలను పరిశీలించి, దరఖాస్తులో పేర్కొన్న వివరాలు సరైనవో కాదో చూసుకొని నిర్ణయం తీసుకోవాలని డా.నివేదిత మోరె తెలిపారు. కానీ ఈ సూచనలకు విరుద్ధంగా దరఖాస్తు దారులను సంబంధిత పత్రాలను, ఫోటో తీసుకుని రావాలని కొందరు దరఖాస్తు చేసుకున్న వారికి ఫోన్లు చేసి రమ్మనడం సబబు కాదని నివేదిత మోరె ఆక్షేపించారు.

రేపు శ్రీకాళహస్తిలో క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ జన్మదినం పురస్కరించుకుని వచ్చే నెల 21న నిర్వహించనున్న జగనన్న క్రీడా సంబరాల కోసం ఈ నెల 17వ తేదీ గురువారం క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కత్తి రాజేశ్వరి తెలిపారు. ఈ మేరకు ఆమె మంగళవారం ఆర్పీబీఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విలేకరులతో మాట్లాడారు. శ్రీకాళహస్తి నియోజక వర్గం ఓపెన్ టూ ఆల్ సెలెక్షన్స్ 18 సంవత్సరాలు పై బడిన యువతీ యు వకులు వాలీ బాల్, కబాడీ, బాట్మింటన్, క్రికెట్ (మెన్) క్రీడ ల్లో అత్యున్నత నైపుణ్యం కలిగిన క్రీడా కారులకు నియోజక వర్గ స్థాయి లో ఎంపికలు జరుగుతాయన్నారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు స్థానిక ఆర్.పి.బి.యస్. బాలుర ఉన్నత పాఠశాలలో 17 వ తేదీ ఉదయం 9 గంటలకు పాల్గొనాలని ఆమె కోరారు. ఇందుకు గాను క్రీడా కారులు రేణిగుంట, ఏర్పేడు, శ్రీకాళహస్తి, తొట్టంబేడు సంబంధించిన వారై ఉండాలన్నారు. ఎంపికలకు వచ్చే వారు ఆధార్ కార్డు, ఆయా క్రీడలకు సంబందిచిన డ్రస్స్ కోడ్ ను తప్పని సరిగా పాటించాలని కోరారు. మరిన్ని వివరాలకు 9985667750 ఫోన్ నంబరులో సంప్రదించాలని ఆమె కోరారు.

టిడిపి శిక్షణ శిబిరం

విశాలాంధ్ర -వెంకటగిరి:గురువారంమధ్యాహ్నం3గంటలకుకళ్యాణమండపంనందువెంకటగిరి తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ కురుగుండ్ల రామకృష్ణ గారి ఆధ్వర్యంలో - శిక్షణ శిబిరం మరియు సమావేశం జరుగుతుందని దక్కిలి మండల పార్టీ అధ్యక్షుడు పోలంరెడ్డి కోటేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశమునకు రాష్ట్ర పార్టీనాయకులు,జిల్లాపార్టీనాయకులుపాల్గొంటున్నారు.కావునకస్టర్ఇంచార్జీ,యానిట్ఇంచార్జీలు,బూత్‌కన్వీనర్లు,మండలపార్టీనాయకులు,గ్రామపార్టీఅధ్యక్షులు,నాయకులుతప్పకహాజరుకావాలనికోరుకుంటున్నారు.

మహిళల పక్షపాతి ముఖ్యమంత్రి

- గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర- సత్యవేడు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మహిళల పక్షపాతిని తిరుపతి జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు.మంగళవారం మండల పరిధిలోని అలిమేలు మంగాపురం గ్రామంలో సర్పంచ్ శిరీష శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది.ముఖ్య అతిథులుగా ఎంపీపీ ప్రతిమసుశీల్‌కుమార్‌రెడ్డి,జడ్పిటిసి విజయ లక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి,బెల్ట్ రమేష్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జరిగిన గడప గడప సభలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం మహిళల పేరుతో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.ఇందులో భాగంగానే ఆసరా,చేయూత,సున్న వడ్డీ పథకం,మహిళల పేరుతో ఇంటి స్థలాలతోపాటు ఇండ్ల నిర్మాణాలు కూడా కొనసాగుతున్న విషయాన్ని ఆయన ప్రస్తావిం చారు. ప్రస్తుతం సచివాలయ భవనాలు,రైతు భరోసా,హెల్త్ క్లినిక్ వంటి భవనాలు నిర్మాణ దశలో ఉన్నట్లు ఆయన చెప్పారు.అలాగే సామాజిక భద్రత పింఛన్ల సొమ్ము ప్రతి ఏడాది పెంచుతూ అవ్వ తాతలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రతినెల ఒకటో తేదీ రాగానే గ్రామ వాలంటీర్ల ద్వారా తలుపు తట్టి వాలంటీ ర్లు పింఛన్ సొమ్ము పంపిణీ చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలోఎంపీటీసీలు ధనలక్ష్మి, సరవన, సర్పంచులు రవి రెడ్డి,సుజాత,మునిస్వామి,రూబెన్,గోవింద్ స్వామి, సురు టుపల్లి మాజీ ఆల య చైర్మన్ ఏపీఎం మునిశేఖర్ రెడ్డి,మండల పరిషత్తు కోఆప్షన్ సభ్యులు మస్తానమ్మ ,వ్యవసాయ మండల సలహా స్థాయి సగం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి,మాజీ సర్పంచ్ గోవిందస్వామి, వైఎస్ఆర్సిపి నేతలు గురు ప్రసాద్,డా లీబాబు యాదవ్,ఆరూరుశేఖర్,రాబర్ట్,కనకరాజ్,పెద్దిరెడ్డివంశిరెడ్డి,శ్రీధర్‌రెడ్డి,సన్యాసయ్య,మునికృష్ణ య్య,కుమార్,సీఐ శివకుమార్ రెడ్డి, ఎస్సై పురుషోత్తం రెడ్డి, తహసిల్దార్ సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో విజయ కుమారి, ఎంఈఓ రవి, హౌసింగ్ ఏఈ వెంకటసుబ్బయ్య, వైయస్సార్ క్రాంతి పదం ఏపిఎం స్వర్ణలత,సిసి పుల్లయ్య,ఉపాధి హామీ ఏపీవో భాస్కరయ్య,ఇరిగేషన్ ఏఈ బాబు,వ్యవసాయ శాఖ అధికారి మురళి,ఐసిడిఎస్ అధికారిని దేవ కుమారి,సంఘమిత్రపూర్ణిమ,గ్రామవాలంటీర్లునాగార్జున,సుకన్య,శశికళ,రేఖ,పలువురుమహిళలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అర్చక సలహా కమిటీకి అనంతబాబు నియామకం



విశాలాంధ్ర - వాకాడు: ఆంధ్రప్రదేశ్ అర్చక సమాఖ్య సభ్యులతో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యా ప్తంగా జిల్లా కమిటీలను నిర్వహించారు దేవాదాయ,ధర్మాదాయ శాఖ కమిషనర్ హరి జవహర్ లాల్ ఈ మేరకు అధికార ప్రకటన విడుదల చేసారు తిరుపతి జిల్లా అర్చక సమాఖ్య ప్రతినిధిగా దీవి అనంతబాబు ను నియమించారు.ఈ సందర్భంగా దీవి అనంతబాబు మాట్లాడుతూ అర్చక లోకానికి తన వంతు సేవ చేయడానికి అవకాశం కల్పించి తనను ఎంపిక చేయడానికి సహకరించిన అర్చక సమాఖ్య పెద్దలకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రభుత్వ నిర్ణయాల ప్రకారం 5 లక్షల పై ఆదాయం గల దేవాలయాలకు సంక్షేమ పథకాలు వర్తింపుచేయుట 43/10 రిజిస్టర్ నందు అర్చకుల పేర్ల నమోదు మరియు అన్ని పథకాలు జిల్లాకు సంబంధించిన ప్రతిపాదనలకు సంబంధించి సలహాలు సూచనలు కమిషనర్ కు అందజేయవలసి ఉంటుందనీ తెలిపారు.

కార్పొరేట్ అనుకూల అటవీ సంరక్షణ నియమాలు

విశాలాంధ్ర - వెంకటగిరి: వెంకటగిరి :అడవులను అటవీ భూమిలోని గనులు ఖనిజాలను కార్పొరేట్లకు, బహుళజాతి సంస్థలకు ధారా దత్తం చేయడానికి, గిరిజనులను,ఇతర అటవీని వాసులను గెంటివేయడానికి భారత ప్రభుత్వం సన్నద్ధమవుతున్నది. ఇందు కొరకు అటవీ సంరక్షణ చట్టం- 2022ను పార్లమెంట్లో ప్రవే శపెట్టింది. ఈ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ,గిరిజన, రైతుకూలీ సంఘాల అఖిల భారత పిలుపు మేరకు రైతు కూలీ సంఘం(ఆం. ప్ర)ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని దాచెరువు, పాలెంకోట గ్రామాల్లో చట్టప్రతులను తగలబెట్టడం జరిగింది .ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం (ఆంధ్ర ప్రదేశ్) జిల్లా సహాయ కార్యదర్శి వి.వి. రమణయ్య మాట్లాడుతూ గిరిజనులు దశాబ్దాల కాలం నుంచి పోరాడి సాధించుకున్న అటవీ హక్కుల చట్టాలన్నింటిని ఈ నూతన అటవీ సంరక్షణ నియమాలు -2022 నీరు గారు స్తున్నాయి. భూమి,అడవులు,నీరు,భూగర్భవనరులను కార్పొరేట్లకు ధారా దత్తం చేయడానికి మోడీ నాయ కత్వంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలి. అడవులను, పచ్చదనాన్ని, పర్యావ రణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉంది . దేశంలోని 40 కోట్ల ఆదివాసీ ప్రజానీకానికి ఆధారమైన అడవులను కాపాడుకొనడానికి అందరం కృషి చేయాలని, బ్రిటిష్ దొరలకు వ్యతిరేకంగా తిరుగు బాటు చేసిన బిర్సాముండా ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతుకూలీ సంఘం నాయకులు జి.తిరు పాలు, ఎం.వెంకటరత్నం,ఎం.మల్లీశ్వరయ్య,స్త్రీవిముక్తిసంఘటననాయకురాలుకె.అజితతదితరులుపాల్గొన్నారు.

నెలలో సైడ్ కాలువా పూర్తి చేయిస్తాం: చైర్మన్



విశాలాంధ్ర- వెంకటగిరి: మాజీమంత్రివర్యులు వెంకటగిరి శాసన సభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి కి 14వ వార్డ్ కౌన్సిలర్ అరి శంకరయ్య అర్జీ ఇచ్చివున్నారు వెంటనే వెంకటగిరి మునిసిపాలిటీ చైర్మన్ నక్కా భానుప్రియకి మరియు కమీషనంకి అదేశాలు జారీ చేశారు.వెంటనే 14వ వార్డ్ కౌన్సిలర్ అరి శంకరయ్య గారిని కలిసి బొగ్గిలమిట్టా ప్రాంతంలో 12 నెలలు నుంచి పెండింగ్ లో ఉన్న సైడ్ కాలువ పరిశీలించారు. వెంటనే చైర్మన్ కమీషనర్‌కి ఒక్క నెలలోపల పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీచేశారు. ఇందులో పాల్గొనా వారు నక్కా వెంకటేశ్వరరావు,కొండూరు వెంకట రత్నంరాజు శ్రీరాము రవణమ్మకాటాబతిన శీనయ్యశ్రీహరికోట నారాయణ కొండూరు గోపాలరాజు తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతోనే విద్యార్థులకు ఉన్నత శిఖరాలు

- ప్రిన్సిపాల్ తులసి

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ : క్రమశిక్షణతోనే విద్యార్థులకు ఉన్నత శిఖరాలను చేరుకునే అవకాశం ఉంటుందని ఎస్ఎంపి ఎస్ జి మంగాపురం నారాయణ క్యాంపస్ స్కూల్ ప్రిన్సిపాల్ తులసి పేర్కొన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వకృత్వం, వ్యాసరచన, క్రీడా పోటీలలో గెలుపొ ందిన విద్యార్థులకు మంగళవారం ఆమె బహుమతులు అందజేశారు. బహుమతులు పొందిన త్రిశూల్ జట్టులోని చిర్రపు కీర్తిప్రియరెడ్డి, టి. రేణు శ్రీ, ఎస్. శ్రీకీర్తన, జి. దీప్తి, ఆర్. స్వప్న, కె. చంద్రలేఖ, ఎం. దివ్య, ఎస్. జైబా అనేసా, డి. విషితలను ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నిరోషా రెడ్డి, బోధనేతర సిబ్బంది స్వాతి, విద్యార్థులు పాల్గొన్నారు.

లైసెన్స్ లేని ఆటోలు సీజ్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నారాయణవనం పుత్తూరు చెన్నై జాతీయ రహదారిలోని నారాయణవనం మండలం సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ ఎదురుగా పుత్తూరు రూరల్ సీఐ ఎం సురేష్ కుమార్ నారాయణవనం పుత్తూరు ఆటో లును తనిఖీ చేస్తూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి లేని వాటికి 30 ఆటోలను పుత్తూరు బ్రేక్ ఇన్స్పెక్టర్కు సీజ్ చేసి అప్పగించడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఆటో డ్రైవర్లకు లైసెన్స్ తప్పనిసరి అతి వేగముతో నడపరాదు ఓవర్ టాక్ చేయరాదు కాలేజీ విద్యార్థులపై ర్యాగింగ్ చేయరాదు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వారు గమ్యాన్ని సురక్ష క్షేమంతో చేర్చాలని కొంతమంది ఆటో డ్రైవర్లకు అవగాహన కలుగజేశారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జయరాం నాయక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఎంఎఫ్ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని మై ఫ్రెండ్స్ అసోసియేషన్ నిర్వహిస్తున్న నిరాశ్ర యుల వసతి గృహంలో మొహమ్మద్ ఫక్రుద్దీన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం రుచిక రమైన భోజనాన్ని అంది ంచారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు మొహమ్మద్ మగ్దూమ్ మాట్లాడుతూ ఎంఎఫ్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి పదేళ్లు పూర్తయిందన్నారు. సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. తన తండ్రి మొహమ్మద్ ఫక్రుద్దీన్ 10వ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. సంస్థ సభ్యులు మొహమ్మద్ అన్వర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తున్న మగ్దుమ్‌కు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలన్నారు. తను చేసే ప్రతి మంచి పనిలో నన్ను భాగస్వామిగా అవకా శం కల్పిస్తున్న మగ్దుమ్ కు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మగ్దుమ్, నాసిన భాస్కర్ గౌడ్, మొహమ్మద్ అన్వర్, వైసీపీ మైనారిటీ యువత అధ్యక్షుడు బాబు, కార్యదర్శి జమీర్, వైసీపీ కాలేషా, సంస్థ ప్రతినిధులు షాకిర్, ఈద్గా యూత్ యస్దాని, కరిముల్లా, షౌకత్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహానికి చెప్పులు దండ వేయడం హేయమైన చర్య

- నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కల్లూరు రవి

విశాలాంధ్ర - గూడూరు : తెలుగుజాతి ముద్దుబిడ్డ, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి చెప్పులు దండ వేయడం హేయమైన చర్య అని గూడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కల్లూరు రవి అన్నారు. గూడూరు మున్సిపల్ పరిధిలోని చెన్నూరులోని తన స్వగృహంలో మంగళవారం కల్లూరు రవి విలేకరులతో మాట్లాడారు. గుంటూరు జిల్లా పెదకాకాని మండలం ఉప్పలపాడులో ఎన్టీఆర్ విగ్రహానికి చెప్పులు దండ వేయడం అనాగరికమైన చర్య అన్నారు. తెలుగు రాష్ట్రాలలోని ప్రజలను దేవుడు ఎవరని అడిగితే వెంటనే నందమూరి తారక రామారావు ఫోటోలు చూపిస్తారని, అంతగా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న వ్యక్తి నందమూరి తారక రామారావు అని, అటువంటి మహానుభావుడిని చెప్పులు దండ వేసి అవమానించడం చాలా నీచమైన పని అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో విగ్రహాలపై దాడులు పరిపాటిగా మారిందన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై దాడులు అధికంగా చేస్తున్నట్లు, ఇటువంటి అనాగరిక చర్యను మానుకోవాలని హితవు పలికారు. ఇటువంటి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, గూడూరు నియోజకవర్గంలోనిఎస్సీలకు ఎటువంటి అన్యాయంజరిగినా, వారిపై దాడులకు పాల్పడిన ఉపేక్షించేది లేదన్నారు.

ఏపీఐఐసీ భూములు పరిశీలించిన జేసీ

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం బసవన్నగుంట గ్రామ పరిధిలో సర్వే నంబరు: 257-2,3,4లో గల 14.25 ఎకరాల భూమిని మంగళ వా రం తిరుపతి జాయింట్ కలెక్టరు డీకే బాలాజీ పరిశీలించారు. బసవన్నగుంట వద్ద ఓ వ్యక్తి శ్రీకాళహస్తి స్టీల్స్ అనే పరిశ్రమ నెలకొల్పాడు. ఇది డీకేటీలో ఉం దని ఫిర్యాదులు రావడంతో తొట్టంబేడు రెవిన్యూ అధికారులు ఈ భూమిని రద్దు చేశారు. ఈ నేప థ్యంలో పరిశ్రమ నిర్వాహకుడు ఏపీఐఐసీకి దరఖాస్తు చేసుకున్నాడు. వారి విజ్ఞప్తి మేరకు తిరుపతి జాయింట్ కలెక్టరు డీకే బాలాజీ ఈ స్థలం పరిశీలించారు. అక్కడ సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సమస్య పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈయన వెంట తొట్టంబేడు తహసీల్దారు ఎర్రం రెడ్డి సుధీర్‌రెడ్డి, వీఆర్వోలు మువర్ణ,చిట్టిబాబు,మండల సర్వేయర్ మోహన్ తదితరులు ఉన్నారు.

ఘనంగా కటకం దీపిక జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయు డుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక జన్మదినవేడుకలను మంగళ వా రం స్థానిక రహదారులు భవనాల అతిథి గృహం ఆవరణమునందు పార్టీ నాయ కులు ఘనంగా నిర్వహించారు. సూళ్లూరుపేట శాసనసభ్యులు, తిరుపతి తిరుమల దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ కిలివేటి సంజీవ య్య, పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, నాయు డుపేట మండల అధ్యక్షురాలు ధనలక్ష్మి లతో కలిసి భారీ కేక్ కటింగ్ జరిపి ఆమెకు జన్మదిన శుభా కాంక్షలు తెలియజేశారు. వైసిపి నాయకులు కటకం జయరామయ్య తన కుమార్తెదీ పికజన్మదిన వేడుకల్లోపాల్గొనితనసంతోషాన్నివ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో నాయుడుపేట మున్సిపాలిటీ కౌన్సిలర్లు, కోఆప్షన్ నెంబర్లు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఫిర్యాదులను పరిష్కరించండి : పవిత్రరెడ్డి

విశాలాంధ్ర - రేణిగుంట :గడప గడప కార్యక్రమం లోఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి దృష్టికి వచ్చిన ఫిర్యాదులను అధికారులు వెంటనే పరిష్కరించాలని రేణిగుంట మండల ఇంఛార్జి బియ్యపు పవిత్రరెడ్డి తెలిపారు. రేణిగుంట మండలంలోని, క్రిష్ణా పురం, ఆర్.మల్లవరం, కరకంబాడి సచివాలయాలను పవిత్రరెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్‌రెడ్డి దృష్టికి వచ్చిన సమస్యలు ఎంత వరకు పూర్తి చేశారు అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరి ష్కారం కాని సమస్యలను కూడా సంబంధిత అధికా రులతో చర్చించి పరిష్కరించాల్సిందిగా సచివాల యం సిబ్బందికి తెలిపారు. గ్రామ అభివృధి కోసం ప్రతి సచివాలయంకు రూ. 20 లక్షలు మన ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి మంజూరు చేశారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల ఎంపిపి హరిప్రసాద్ రెడ్డి, సర్పంచ్లు, మండల అధికారులు, సచివాలయం సిబ్బంది వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుపరచండి

విశాలాంధ్ర-కోట: గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కేశవరం పంచాయతీ పరిధిలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని ఆయన మంగళవారం పరిశీలించారు.ఈసందర్భంగ ఆయన మాట్లాడుతూ వర్షాలు అధికంగా కురిసిన నేపథ్యంలో గ్రామాల్లో పారిశుధ్య పనులుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని త్వరితగతిన పూర్తిచేసి అందు బాటులోకి తీసుకొని రావాలన్నారు ఆయన వెంట ఎంపీడీవో భవాని,ఇంచార్జ్ఈవోపీఆర్డీశ్రీ నివాసులు ,వైసిపినాయకులు శ్రీరామ్. గురుస్వామి, ఉలవకాయల.ప్రసాద్ పాల్గొన్నారు.